


DD9 వార్త

తెలుగు దినపత్రిక

బుధవారం, సెప్టెంబర్ 17, 2025




# కలెక్టర్.. కాదు కాదు కాంగ్రెస్ క్యాడర్



## కండువా కప్పుకోని కార్యకర్త

- గొడవర్తి.. ఏకంగా కలెక్టర్ తోనే పేచీ
- పాలనాధికారిపై ఓ రేంజ్ లో ఫైర్
- నా ఆస్తి మొత్తం పార్టీకి ఇచ్చేస్తా
- అధికారంలోకి రాగానే ఆయన సంగతి చూడాల్సిందే
- కలెక్టర్ తీరుపై కేటీఆర్ కు ఫిర్యాదు

**కారు పార్టీ ఏకంగా కలెక్టర్ తోనే కయ్యానికి సై అంటుంది. ఇటీవల బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సమావేశమైన నేపథ్యంలో ములుగు జిల్లా నాయకులు కలెక్టర్ వ్యవహార శైలిపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ కలెక్టర్ ఎక్కడ ఉన్నా ఎలాంటి పొజిషన్లో ఉన్న కచ్చితంగా ఆయన సంగతి చూడాల్సిందేనంటూ ఆ పని మీ వల్లే సాధ్యమవుతుం దంటూ కేటీఆర్ హామీని ఇవ్వాల్సిందిగా అడిగారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరును కేటీఆర్ కు వివరించారు. తీవ్రమైన స్వరంతో కలెక్టర్ కోసం ఆయన బిఆర్ఎస్ సమావేశంలో మాట్లాడడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది**

**డిడి 9వార్త ములుగు :** ఆయన కలెక్టర్ కాదు.. కండవా కప్పుకోని కాంగ్రెస్ క్యాడర్. కేవలం కాంగ్రెస్ పార్టీ చెప్పిన ట్లుగానే చేస్తుంటారని ఆరోపణలు. జిల్లా పాలనాధికారిగా ఆయన అధికార పార్టీ అడుగులకు మడుగు లొత్తుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారంటూ ములుగు జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు గొడవర్తి నరసింహమూర్తి కేటీఆర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ అంశానికి ప్రాధాన్యత. సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో అనుకూలంగా వ్యవ హరిస్తున్న కలెక్టర్ పై రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా చర్యలు తీసుకోవాలంటూ గొడవర్తి కేటీఆర్ ను కోరారు తన ఆస్తులు అమ్మి అవసరమైతే పార్టీకి ఇస్తానని కానీ తమను ఇబ్బందులు పెడుతున్న ఆ కలెక్టర్ ని మాత్రం వదిలిపెట్టొద్దంటూ ఇందుకు కేటీఆర్ హామీ ఇవ్వాలంటూ కోరారు. అయితే కలెక్టర్ పై బి బి ఆర్ ఎస్ నేత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి ఏకంగా జిల్లా కలెక్టర్ లక్ష్యంగా చేసుకొని బి ఆర్ ఎస్ పార్టీ కయ్యానికి సంసిద్ధం కావడం వెనక బలమైన కారణాలే ఉండి ఉండవచ్చు అని అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. కలెక్టర్ ని వదిలిపెట్టేదే లేదంటూ నరసింహమూర్తి చేసిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా పాలనాధికారి తీరిపై కూడా చర్చలు సాగుతున్నాయి. టిఆర్ఎస్ పార్టీ పరంగా ఆ కలెక్టర్ ఆ పార్టీ నేతలను ఎలాంటి ఇబ్బందులకు గురి చేశారు అనే టాపిక్ ఇప్పుడు అందరి నోళ్ళల్లో నానుతుంది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం చెందిన గొడవర్తి నరసింహ మూర్తి రాజకీయంగా ఆ ప్రాంతంలో ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదు రెడ్డి పోరాడే తత్వం గల ఆయన ఏదో అతిపెద్ద కారణంతోనే కలెక్టర్కు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో గళం విప్పారనేది అర్థమవుతుంది. అయితే బి ఆర్ ఎస్ పార్టీకి కలెక్టర్ కి మధ్య ఎలాంటి కయ్యం ఉందో తెలియదు గానీ అక్కడ మాత్రం కలెక్టర్ అధికార పార్టీ నాయకుల కనుసన్నలోనే నడుస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా జిల్లాలో ఇసుక మాఫియా కు వెన్నుదన్నుగా ఉంటున్న అధికార పార్టీకి చెందిన జిల్లా నాయకుడు చేసే సైగలకు అనుగుణంగానే పాలనాధికారి పనితీరు నడుస్తుందనే చర్చలు విపరీతంగా ఉన్నాయి. కాంగ్రెస్ జిల్లా నాయకుడు చెప్పింది చెప్పినట్టుగానే ఇసుక ర్యాంపులు మంజూరు కావడం సర్వేలు జరగడం సొసైటీ లేకున్నా నిబంధన ప్రతిక్రమించడం నడి గోదారిలో సర్వేలు చేయించడం లాంటి పరిణామాలు ఆ జిల్లాలో చోటు చేసుకోవడం చూస్తే బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నట్లుగానే కనిపిస్తున్నాయి జిల్లావ్యాప్తంగా ఇసుక ర్యాంపులను కైవసం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకుని కి లాభం చేకూర్చేలానే ఆ కలెక్టర్ చర్యలు ఉంటున్నాయి అనేది పబ్లిక్ లో నుండి వస్తున్న అభిప్రాయాలు అందుకే జిల్లాలో ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమాలు ఓవర్ లోడింగ్ అదనపు డబ్బులు వసూళ్లు వంటి పరిణామాలు చోటు చేసుకున్న అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు ప్రభుత్వ పరంగా వచ్చే అనేక రకాలైన లబ్ధి పథకాలు కాంగ్రెస్ నేత చెప్పినట్లుగానే జిల్లాలో అధికారులు చేస్తున్నారని భావన ఇప్పటికే వచ్చేసింది ఈ క్రమంలోనే కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ నాయకుడు చేసిన విమర్శలు ఆరోపణలు జనంలోకి వేగంగా చూసుకొని వెళ్లాయి దీంతో గొడవర్తి నర్సింగ్ మూర్తి వ్యాఖ్యలపై ఇప్పుడు చిలువలు పలవలుగా చర్చలు జరుగుతున్నాయి.




